

# నేటిధాత్రి®

నిష్పక్షపాత వార్తల నిజరూపం


తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 18-03-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 299 రూ॥ 6.00




# నాయకులారా ఇదేం పాడు పద్ధతి!

# డ్రగ్స్ పార్టీ లేమిటి!?






## ఓ వైపు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ చైతన్యం కలిగిస్తోంది.

## "సీఎం రేవంత్ రెడ్డి" డ్రగ్స్ ఫ్రీ స్టేట్ చేయాలని పట్టుదలతో వున్నారు

## .పోలీస్ శాఖ శక్తి వంచన లేకుండా కృషి చేస్తోంది

## .ఈగల్ టీమ్ ఏర్పాటుతో డేగ కళ్ళతో చూస్తూనే వుంది

- ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూనే ఉంది.
- అవేర్‌నెస్ కార్యక్రమాలు అనేకం చేస్తూనే వున్నారు.
- డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా తెలంగాణా ను తీర్చి దిద్దాలని పని చేస్తున్నారు.

- నాయకులే ఇలా దొరికితే సమజానికి ఏం సంకేతాలు పంపుతున్నట్లు?
- నాయకులే ఇలా ప్రవర్తిస్తే వారి పిల్లలు నేర్చుకోరా? •రేపటి తరం కూడా చెడిపోదా?
- ఏ పార్టీ నాయకులయినా సరే ఆదర్శంగా లేకపోతే ఎలా?
- డ్రగ్స్ కేసుల్లో దొరికే నాయకులను పార్టీలు బహిష్కరించాలి?
- ప్రజా ప్రతినిధులుగా ఎలా అర్హులైతారు?

## ఎన్నికల కమిషన్ జీవిత కాలం ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధించాలి?

- అప్పుడే నాయకులకు భయం వుంటుంది?
- కింది స్థాయి నుంచి పై స్థాయి నాయకులకు వణుకు పుడుతుంది?


## ఫామ్ హౌజులు..పార్టీలు? మాదక ద్రవ్యాలు?

- నాయకులు..మత్తు పదార్థాలు. •ఎక్కడికి పోతుంది ఈ సమాజం!
- అమాయక యువత డ్రగ్స్ అలవాటు చేసుకుంటున్నారు?
- డ్రగ్స్ కు బానిసలౌతున్నారు బలై పోతున్నారు?
- జీవితాలు నాశనం చేసుకుంటున్నారు.
- డ్రగ్స్ బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత నాయకులకు లేదా?
- ప్రజా ప్రతినిధులుగా ఆ బాధ్యత మాది కాదనుకుంటున్నారా?
- తెలియని వారు తప్పు చేస్తే బుద్ధి చెప్పి మార్చొచ్చు?

## •తెలిసి తప్పు చేసిన వారికి శిక్ష పడితేనే సమాజంలో భయం పుడుతుంది?

హైదరాబాద్, నేటిధాత్రి:

ఎటు పోతుందీ సమాజం. ప్రజలకు ఆదర్శంగా, వారి జీవితాలను తీర్చిదిద్దే స్థానంలో వున్న నాయకులు మత్తు పదార్థాలకు అలవాటు పడడం ఏమిటి? మాదక ద్రవ్యాలను వినియోగించడం ఏమిటి? ప్రజా జీవితంలో సమాజానికి తలవంపులు తెచ్చే పనులు చేయడమేమిటి? ఫామ్ హౌజ్‌ల సంస్కృతి ఏమిటి? ప్రశాంతమైన జీవినం కోసం నిర్మాణం చేసుకున్న ఫామ్ హౌజ్‌లలో ప్రైవేటు పార్టీలు ఏర్పాటు చేసుకోవడమేమిటి? అందులో గ్రడ్స్ వినియోగించడమేమిటి? కొంత మంది నాయకులు ఎటు వెళ్తున్నారు? సమాజాన్ని ఎటు వైపు తీసుకెళ్తామనుకుంటున్నారు. మన దేశంలో డ్రగ్స్ వినియోగం చట్టరిత్యా నేరం. డ్రగ్స్ తీసుకోవడం తప్పని నాయకులకు తెలుసు. నేరమని కూడా తెలుసు. ప్రజలు తీసుకుంటే నేరం..మేం తీసుకుంటే నేరం కాదనుకుంటున్నారా? డ్రగ్స్ అనేది వ్యసనమే కాదు, ఆరోగ్యానికి హాని కరం. ఒక్కసారి దానికి బానిక అయితే దాని వలయం నుంచి తప్పించుకోవడం సాధ్యం కాదని తెలుసు. నాయకులే డ్రగ్స్‌కు అలవాటు పడడం సమాజానికి హనికరమని తెలుసు. తెలిసి తెలసి నాయకులు తప్పు చేయడం ఎవరికీ క్షమార్హంకాదు. సమాజానికి అసలే మంచిది కాదు. ఒకప్పుడు బాగా సంపాదనపరులు, నాయకులు తమ పుట్టిన రోజు వేడుకలు పెద్ద పెద్ద హెూటళ్లలో చేసుకోవడం గొప్పగా భావించేవారు. సమాజంలో తమ పరపతిని చూపించుకునేవారు. కాని వ్యసనాలు అలవాటు చేసుకున్న కొంత మంది నాయకులు, సమాజంలో కొద్దో గొప్ప పేరు, పరపతి సంపాదించుకున్న వారు, వ్యాపార వేత్తలు ఫామ్ హౌజ్‌లలో ప్రైవేటు పార్టీలు చేసుకోవడం ఇప్పుడు ట్రెండ్‌గా మారింది. అందులోనూ గ్రడ్స్, విదేశీ మద్యాల వినియోగంతో అతి ఖరీదైన పార్టీలు చేసుకోవడం గొప్ప ఫ్యాషనైపోయింది. కాని తాము తప్పు చేస్తున్నామన్న భావన వారిలో లేకుండాపోతుంది. నేరం చేస్తున్నామన్న భయం కూడా లేకుండాపోతోంది. ఇప్పటికే పబ్ కల్చర్ వచ్చిన తర్వాత తెలంగాణలో యువత అనేక వ్యసనాలకు గురౌతున్నారు. ఒకరిని చూసి ఒకరు నేర్చుకుంటున్నారు. మంచి వాళ్లు కూడా అలవాటు చేసుకుంటున్నారు. అలా యువతను కొంత మంది డ్రగ్స్ అమ్మకం దారులు, అదే వ్యాపారంగా గుట్టు చప్పుడు కాకుండా అమ్ముకునేవారు యువతను టార్గెట్ చేస్తున్నారు. అలా ఎంతో మంది యువత పెడ దారిలో పడుతున్నారు. అలాంటి వారిని చైతన్యం చేసి, సమాజాన్ని మంచి దారిలో పెట్టాల్సిన అవసరం రాజకీయ వ్యవస్థకు వుంది. ఎందుకంటే ఎంత మంది మేధావులు చెప్పినా, ఎంత కఠినమైన చట్టాలు అమలు చేసినా, రాజకీయ వ్యవస్థ చెప్పే మాటలు జనంలోకి బాగా వెళ్తాయి. నాయకులు చెప్పింది జనం ఆచరిస్తారు. పాటిస్తారు. అనే నమ్మకం కూడా మన సమాజంలో బలంగా వుంది. ఎందుకంటే ఒక నాయకుడు మంచి నడవడికతో వుంటే ఆయన అనుచరులు కూడా అదే బాటలో నడుస్తారు. అదే నాయకుడు వ్యసన పరుడైతే, డ్రగ్స్ తీసుకునే వ్యక్తి అయితే తాము కూడా తీసుకోవాలి అనుచరలు కూడా ఆలోచిస్తారు. వారు కూడా దానికి బానిసలౌతారు. ఇలా కొంత మంది నాయకుల మూలంగా వ్యవస్థ మొత్తం చెడిపోతుంది. తెలంగాణ రాష్ట్రాన్ని ఎలాగైనా డ్రగ్స్ ఫ్రీ స్టేట్ చేయాలని సిఎం. రేవంత్ రెడ్డి తొలి రోజు నుంచి పట్టుదలతో వున్నారు. అనేక సార్లు ఈ విషయంపై ఆయన ప్రజలకు సూచన చేశారు. అదికారులతో రివ్యూలు చేశారు. డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతున్నారు. అందుకు ఏర్పాటైన ఈగల్ టీమ్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే సమస్యే లేదని సిఎం. రేవంత్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. అయినా ప్రజా ప్రతినిధులే ఇలాంటి పార్టీలు చేసుకోవడం సమాజానికే తలవంపులని చెప్పకతప్పదు. రాజకీయ నాయకులు దొరికినంత మాత్రాన దీన్ని ఎవరూ రాజకీయం చేయెద్దు? రంధ్రాన్వేషణలు చేయొద్దు? రాజకీయ కక్షలంటూ సొల్లు పురాణాలు ఎవరూ చెప్పొద్దు. డ్రగ్స్ తీసుకున్నట్లు స్పష్టమైన ఆదారాలు పోలీసులు సేకరించారు. వారు డ్రగ్స్ తీసుకున్నట్లు కూడా వెల్లడైంది. దాన్ని పోలీసు శాఖ కూడా దృవీకరించింది. అయినా ఇందులో రాజకీయాలు మాట్లాడానికి ఏమీ లేదు. చట్టం తన పని తాను చేసుకుపోనివ్వాలి. ఇందుకోసం ఏర్పాటైన ఈగల్ టీమ్‌కు ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛనిచ్చింది. ఓ నాయకుడికి ఒకలా, మరో నాయకుడికి మరోలా అని లేని పోని రాజకీయ లెక్కలు చెప్పుకోవడం కూడా సిగ్గు చేటు. అసలు ఆ పామ్ హౌజ్‌లో అసాంఘీక కార్యకలాపాలు నిర్వహించడమే నేరం. అలాంటప్పుడు ఇందులోకి రాజకీయాలు జొప్పించడం కూడా సమాజానికి ఎంత మాత్రం మంచిదికాదు. ఆయా రాజకీయ పార్టీలకు అసలే మంచిది కాదు. ప్రజలు ఆయా పార్టీల మీద నమ్మకం కోల్పోయే ప్రమాదం కూడా వుంది. ప్రజలు చాలా సులువుగా మర్చిపోతారని అనుకుంటే పొరపాటు. పైగా ప్రతిపక్షంలో వున్న పార్టీలు ఎంతో జాగ్రత్తగా వుండాలి. ప్రజాపక్షం నిలిచే నాయకులు తప్పులు చేయకుండా ఆదర్శంగా వుండాలి. ఇలాంటి దుష్టపనులు చేస్తే పాలకపక్షం ఊరుకుంటుందా? చట్టం చూసి చూడనట్లు వదిలేస్తుందా? ఈ మాత్రం సోయి లేకుండా నాయకులు వ్యహరిస్తారా? ఇది బాద్యతారాహిత్యం కాదా? అది ఏ పార్టీ నాయకుడైనా సరే అలాంటి నాయకులను పార్టీలో వుండన్వికూడదు. ఏ పార్టీ అలాంటి నేతలను పార్టీలు దగ్గర తీయొద్దు. వారికి ఎన్నికల్లో అవకాశాలు కల్పించొద్దు. అంతే కాదు ఎన్నికల సంఘం కూడా అలాంటి నాయకులను ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేదం విధించాలి. అలా చేస్తే తప్ప నాయకులు మారరు. అయినా నాయకులే ఇలా డ్రగ్స్ సేవించి పట్టుబడితే ఆ కుటుంబ సభ్యులు ఏమనుకుంటారు? వారి పిల్లలు ఎలా తయారౌతారన్న సోయి కూడా వుండదా? రేపటి రోజు వారి పిల్లలు నాయకులైతే ఇదే ఆదర్శంగా తీసుకోరా? నాయకులే ఇలా డ్రగ్స్ తీసుకుంటున్నారని తెలిస్తే వారి పిల్లలు నేర్చుకోకుండా వుంటారా? పరోక్షంగా వారి పిల్లలకు నాయకులే దగ్గరుండి నేర్పుతున్నారా? ఏమనుకోవాలి? ఓ వైపు ఈగల్ టీమ్ రాత్రనక, పగలనక డ్రగ్స్ నివారణ కోసం పనిచేస్తోంది. ఎక్కడా డ్రగ్స్ లేకుండా చూసుకుంటుంది. యువత పెడ దారిలో పడకుండా చూసుకుంటోంది. మరో వైపు ప్రభుత్వం ప్రజలను చైతన్యం చేసేందుకు అనేక రకాలుగా ప్రచారం చేస్తోంది. ప్రజలను చైతన్యం చేయడంకోసం అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహస్తోంది. అందుకోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. అలాంటి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన సామాజిక బాద్యత కల్గిన నాయకులే పోలీసుల కళ్లు గప్పి డ్రగ్స్ పార్టీలు చేసుకోవడం అంటే సమాజానికి తప్పుడు సంకేతం కాదా? ఇక్కడ నాయకుల పేర్లు అక్కర్లేదు. కాని నాయకుల విలువ ముఖ్యం. ఇలా డ్రగ్స్‌లో పట్టుబడితే రేపటిరోజున ప్రజల ముందు ఎలా తలెత్తుకోగలమని ఒక్క క్షణం కూడ ఆలోచించరా? మాదకద్రవ్యాలను మానుకోలేరా? మానుకోలేని నాయకులు ప్రజా నాయకులుగా అర్హులు కాదు. వారిని పార్టీలకు కూడా వెలివేయాలి. పైగా చట్ట పరంగా శిక్షను కూడా అనుభవించాలి. అప్పుడు ఈ సమాజం బాగుపడుతుంది. డ్రగ్స్‌కు అలావాటు పడిన వారికి భయం పడుతుంది. దానిని ముట్టుకోవాలన్నా, పేరెత్తాలన్నా గుబులు పుట్టాలి. చట్టం తమను శిక్షిస్తుందన్న భయం వుండాలి. సిఎం. రేవంత్ రెడ్డి చెప్పినట్లు ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదన్నట్లే పట్టుబడిన వారిని జైలు పంపడంతో గట్టి హెచ్చరిక జారీ చేసినట్లే..యువత కూడా మారితే మన తెలంగాణ గొప్పగా తీర్చిదిద్దబడుతుందని చెప్పడంతో సందేహం లేదు. తెలంగాణ డ్రగ్స్ ఫ్రీ స్టేట్ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకున్నప్పుడు అది అసాధ్యమసలే కాదు..అందరం ప్రతిజ్ఞ చేయాలి. డ్రగ్స్ ఫ్రీ స్టేట్ కోసం అందరం కృషి చేయాలి. చట్టపరంగా ఈగల్ టీం చేసేది చేస్తున్నది. వారికి అందరం సహకరిస్తే డ్రగ్స్ ఫ్రీ స్టేట్ సాధ్యమే.

మీ కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ, నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను వింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ, నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం




బుధవారం 18-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 299 రూ॥ 6.00




exclusive

# ఐదు రాష్ట్రాలలో కమలం వికాసం!

## ఐదు రాష్ట్రాలలో బీజేపీ గెలిస్తే జమిలి ఎన్నికలు ఎంతో దూరం ఉండదు






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888

- తమిళనాడు లో పాగా వేయడం ఖాయం!
- పశ్చిమ బెంగాల్ లో విజయం తథ్యం.
- అస్సాం లో మళ్ళీ బీజేపీదే అధికారం
- కేరళంలో బలమైన అడుగు సాధ్యం.
- పాండిచేరి లో సునాయాస విజయం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



- వీలైనంత తొందరగానే జమిలి ఎన్నికలు జరిగే అవకాశం.
- తెలంగాణా రాజకీయాలు చక చకా మారిపోవచ్చు?
- రెండేళ్లలో తెలంగాణా లో కాషాయం రేపరెపలాడొచ్చు!
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ కి అధికారం దక్కొచ్చు!
- దక్షణాధిలో బీజేపీ తిరుగులేని శక్తిగా మారొచ్చు!
- దేశమంతా కాషాయమై బీజేపీ అన్ని రాష్ట్రాలలో అధికారం సొంతం కావొచ్చు.
- దేశమంతా డబులింజన్ సర్కార్ లతో కాషాయం కళకళలాడొచ్చు


- అదే జరిగితే వచ్చే ఎన్నికల్లో తెలంగాణా లో బీజేపీ జెండా కు ఎదురుండక పోవచ్చు?
- తెలంగాణా లోను అధికారం సొంతం చేసుకోవచ్చు?
- మళ్ళీ బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షులు కావొచ్చు?

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఐదు రాష్ట్రాల ఎన్నికలకు నగార మ్రోగింది. ఇప్పటికే ఆరు నెలలుగా హెూరా హెూరీ ప్రచారం జరుగుతోంది. సభలు సమావేశాలు, వ్యూహాలు, ప్రతి వ్యూహాలు, హామీలు, మ్యానిఫెస్టోల రూపకల్పన, పొత్తులు వంటి అనేక అంశాలు తెరమీదకు వస్తూనే వున్నాయి. ఆ ఐదు రాష్ట్రాలకు జాతీయ స్దాయి నాయకులు క్యూ కడుతూనే వున్నారు. స్దానిక నాయకత్వాలు, పార్టీలు తమ తమ ప్రచారాలు సాగిస్తూనే వున్నాయి. ఎన్నికల సమయం రానే వచ్చింది. ఐదు రాష్ట్రాలకు వచ్చే నెలలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఆరు నెలల ప్రయాస ఒక ఎత్తేతే ఈ పదిహేను రోజుల ప్రచారం, అభ్యర్దుల ఎంపిక, పార్టీ మధ్య అవగాహన ఎంతో కీలకం. ముందుగా తమిళనాడు రాష్ట్రంలో ఈసారి ఎన్నికలు ఏక కాలంలో జరగనున్నాయి. కేరళలలోనూ ఏక కాలంలో జరిపనున్నారు. అస్సాం, బెంగాల్‌లలో మాత్రమే రెండు విడుతలుగా ఎన్నికల నిర్వహణ జరుగుతుంది. పాండిచ్చేరిలో కూడా ఒకే రోజులో ఎన్నికలు జరగుతాయి. అయితే ఈ ఐదు రాష్ట్రాలలో బిజేపి దూసుకుపోతుందన్న వార్తలు మాత్రం జాతీయ స్దాయిలో విస్తృతంగా ప్రచారంలో వున్నాయి. ముఖ్యంగా దక్షిణాదిలో ఈసారి బిజేపి తన హవా మొదలౌతుందని అంటున్నారు. ఇప్పటి వరకు జాతీయ పార్టీలకు ప్రాదాన్యత లేని తమిళనాడులో బీజేపి చాలా ముందుంజలో వున్నట్లు అనేక సర్వే సంస్థలు చెబుతున్నాయి. గతంలో ఈ స్దాయిలో కాంగ్రెస్ కూడా లేదని తెలుస్తోంది. తమిళనాడులో ఒంటరిగానే బిజేపి పోటీ చేస్తున్న సంకేతాలు ఇప్పటి వరకు అందుతున్నాయి. అయినా బిజేపి ప్రస్తుతం అదికారంలో వున్న డిఎంకె కన్నా మెరుగైన స్దానంలో వున్నట్లు సమాచారం. అయితే ఏఐడిఎంకే కు జనం ఆదరణను బట్టి మరింత బిజేపికి అనుకూలంగా వుంటుందని తెలుస్తోంది. మరో వైపు తమిళనాడు రాజకీయాల్లోకి వచ్చిన టివికేతో బిజేపి పొత్తు సంప్రదింపులు జరుగుతున్నట్లు కూడా సమాచారం. అందుకు ఆంద్ర ప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ రాయభారం చేసే పరిస్దితి కనిపిస్తోంది. పవన్ కళ్యాణ్ చిరంజీవి కుటుంబాలకు తమిళనాడులో కూడా మంచి పేరుంది. వారి సినిమాలకు కూడా మంచి ఆదరణ వుంది. హీరోగా



పవన్‌కు అక్కడి యూత్‌లో మంచి క్రేజ్ వుంది. ఆ క్రేజ్ ఉపయోగించుకోవాలిన బిజేపి చూస్తోంది. తమిళనాడులో బిజేపి పెద్దలతో పాటు, పవన్ కూడా ప్రత్యేకంగా ప్రచారం నిర్వహిస్తారని తెలుస్తోంది. దాంతో బిజేపికి మెరుగైన స్దానాలు పొందేందుకు అవకాశం వుంది. అదే సమయంలో టివికే అద్యక్షుడు విజయ్‌కు కూడా తమిళనాడులో మంచి ఫాలోయింగ్ వుంది. ప్రస్తుతం ఆయన తమిళనాడులో అగ్రహీరోగా వెలుగొందు తున్నారు. బిజేపితో కలిస్తే బాగుంటుందన్న సంప్రదింపులు కూడా త్వరలో జరిగే అవకాశ మున్నాయని వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరుకైతే తమిళనాడులో తళపతి విజయ్‌కు వన్ సైడ్ విన్ కనిపించడం లేదు. అదికార పార్టీకి ప్రత్నామ్నాయంగా కూడా జనం బావించడం లేదు. తమిళనాడులో అధికార డిఎంకెకు ప్రత్నావ్నాయంగా బిజేపి మాత్రవే కనిపిస్తుంటున్నారు. అందుకే గత ఏడాది కాలంగా హెూం శాఖ మంత్రి అమిత్‌షా పూర్తి కాన్‌సంట్రేషన్ చేస్తూ వస్తున్నారు. ఇటీవల ప్రధాని మోడీ కూడా పలు పర్యాయాలు తమిళనాడుకు వెళ్లారు. ఎన్నికల ప్రచారంలో కూడా విస్తృతంగా పాల్గొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. తమిళ రాజీకయాల్లో ఈసారి బిజేపి కీలకమైన భూమిక పోషించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిజేపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆశ్చర్యపోనక్కర్లేదు అంటున్నారు. అలాగే మరో దక్షిణాది రాష్ట్రమైన కేరళంలో కూడా బిజేపి బలంగానే కనిపిస్తోంది. అక్కడి ప్రజల కోసం రాష్ట్రం పేరు కూడా మార్పు చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు కోరుకుంటున్నదానిని నిజం చేశారు. పైకి వామపక్ష పార్టీలది పై చేయి కనిపించినా, కాంగ్రెస్‌కు కొంత అనుకూలమైన వాతావరణం వున్నట్లు ప్రచారం వున్నా, ప్రజల్లో మాత్రం బిజేపిని బలంగా కోరుకుంటున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే కేరళలలో విద్యావంతులు ఎక్కువ. వాళ్లు మిగతా రాష్ట్రాలలో లాగా ఎన్నికల సభలకు హాజరు కాదు. అక్కడ ఎప్పుడైనా సైలెంట్ ఓటింగ్ వుంటుంది. ఆ సైలెంట్ ఓటింగ్ బిజేపికి అనుకూలంగా వుంటుందని కొన్ని సర్వే సంస్థలు తెలియజేస్తున్నాయి. ఇక ఉత్తరాదిలో ప్రధానంగా అందరూ చూస్తున్న రాష్ట్రాలలో పశ్చిమ బెంగాల్‌లో ఈసారి బిజేపి విజయం ఖాయంగా కనిపిస్తోంది. ఇందులో ఎలాంటి షశబిషలు అవసరం లేదంటున్నారు. గత ఎన్నికల్లో ఏకంగా సిఎంగా వున్న మమత బెనర్జీ ఓడిపోవడం జరిగింది. పార్టీ గెలిచినా, ఆమె ఓడిపోయింది. అంటే మమత బెనర్జీ ప్రభావం ఈ ఎన్నికలల్లో మరింత తగ్గిపోయిందని తెలుస్తోంది. ఈసారి బిజేపి వేస్తున్న వ్యూహాలు ఖచ్చితంగా తృణమూల్ కాంగ్రెస్ ఓడిస్తాయని సర్వేలు కూడా వెల్లడిస్తున్నాయి. ఇక అస్సాంలో ఎలాగూ ఇప్పటికే బిజేపి అదికారంలో వుంది. మరోసారి ప్రజలు బిజేపికే పట్టం కడతాయని అన్ని సర్వే సంస్థలు ముక్త కంఠంతో చెబుతున్నాయి. ఇక పాండిచ్చేరి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అక్కడ కూడా బిజేపి జెండా ఎగరడం ఖాయమే అంటున్నారు. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బిజేపి ఘన విజయం తర్వాత దేశ రాజకీయాల్లో అనేక మార్పులు చోటు చేసుకునే అవకాశం వుంది. బిజేపి పార్టీ 2027లోనే జమిలీ ఎన్నికలకు వెళ్తుందని చెప్పడంలో సందేహం లేదు. ఆరు నెలల్లో జనాభ గనణ పూర్తి చేసి, ఆరు నెలల్లో నియోజకవర్గాల పునర్విభజన పూర్తిచేసే అవకాశం కనిపిస్తోంది. 2027 చివరి కల్లా జమిలీ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్దమౌతుందని అంటున్నారు. జమిలీ ఎన్నికలు బిజేప కల. ఎలాగైనా బిజేపి ఒక్కసారైనా జమిలీ జరపాలని చూస్తున్న సంగతి తెలిసిందే. పైగా మరో దశాబ్ధకాలం పాటు మోడీ ప్రధానిగా కొనసాగే అవకాశం వుంది. దేశంలోనే అత్యధిక కాలం పనిచేసిన

ప్రధానిగా రికార్డు సృష్టించాలనేది మోడీ ఆకాంక్ష అనేది కూడా అందరికీ తెలిసిందే. గత పార్లమెంటు ఎన్నికల్లో బిజేపి సంపూర్ణ మెజార్టీ సాదించకపోయినా, తర్వాత జరిగిన అన్ని రాష్ట్రాల ఎన్నికల్లోనూ బిజేపి తిరుగులేని విజయాలు లిఖిస్తూ వస్తోంది. ఆ మధ్య జరిగిన హర్యానా, డిల్లీ ఎన్నికల్లోనూ బిజేపి అనూహ్య విజయం సాదించింది. తర్వాత జరిగిన బిహార్ , మహరాష్ట్ర ఎన్నికల్లో మళ్లీ తన హవా కొనసాగించింది. ఇలా దేశంలోని అన్ని రాష్ట్రాలలో బిజేపి అదికారంలో వున్నట్లే లెక్క. కేవలం మూడు రాష్ట్రాలలో మాత్రమే కాంగ్రెస్ అదికారంలో వుంది. ప్రాంతీయ పార్టీల విషయానికి వస్తే పశ్చిమ బెంగాల్‌లో ఈసారి విజయం ఖాయమైపోయినట్లే లెక్క. దక్షిణాదిలో తమిళనాడులో గెలిచే పరిస్దితులు పుష్కలంగా వున్నాయి. అలా దేశమంతా విస్తరించిన వేళ జమిలీ ఎన్నికలు నిర్వహిస్తే బిజేపికి రెండింట మూడు వంతుల మెజార్టీ వస్తుందని అంచనా వేస్తున్నారు. మరో పదేళ్లపాటు బిజేపికి ఎలాంటి ఎదురుండదని అనుకుంటున్నారు. ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరిగిన వెంటనే తెలంగాణ మీద బిజేపి పూర్తి స్దాయి దృష్టిపెడుతుందని అంటున్నారు. ఇప్పటికే అధ్యక్షుడు రాంచంద్రరావు పార్టీని చాప కింద నీరులా పార్టీని విస్తరిస్తున్నారు. ఆయన చేస్తున్న రాజకీయం పైకి కనిపించకపోయినా, ఎంతో చాకచక్యంగా పార్టీని మరింత బలోపేతంచేస్తున్నారు. ఈవిషయాన్ని కూడా ఆయన పెద్దగా ప్రచారం చేసుకోవడం లేదు. బిజేపి రాజకీయం ఆది నుంచి ఇలాగే వుంటుంది. పార్టీకి చెందిన సామాన్య కార్యకర్తలతోనే పార్టీల నాయకుల ఎక్కువగా సంప్రదింపులు జరుపుతుంటారు. మిగతా పార్టీలన్నీ నాయకులతో సమావేశాలు నిర్వహిస్తుంటారు. బిజేపి అందుకు భిన్నంగా కార్యకర్తల మనసులను గెల్చుకుంటుంది. క్షేత్ర స్దాయి పరిస్టితులను తెలుసుకుంటుంది. పైకి రామచంద్రరావు ఏమీ చేయడం లేదన్న విమర్శలు వస్తున్నా, ఆయన ఎంతో సైలెంట్‌గా తన రాజకీయం తాను చేసుకుంటూ పోతున్నారు. తెలంగాణలో ఎన్నికలకు రెండున్న సంవత్సరాలు వుంది. ఈలోపు పార్టీని బలోపేతం చేయడం కోసం మరోసారి కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను రంగంలోకి దింపుతుందని సమాచారం. యూత్‌ను, సామాన్య ప్రజలను ఆకర్షించేలా మాట్లాడడం బండిసంజయ్ స్పెషాలిటీ. ఏదైనా సరే ఆయన సూటిగా చెప్పేస్తారు. ఏ విషయాన్నైన్నానా సరే కుండబద్దలు కొట్టినట్లు చెబుతారు. అలాంటి నాయకుడిని ఈసారి ఎన్నికలరంగంలోకి దింపి, జాతీయ స్దాయి నాయకుల నిరంతర పర్యవేక్షణ చేస్తూ, బిజేపి తన స్టైల్‌లో రాజకీయం చేయడం అనేది చాలా ప్రత్యేకంగా వుంది. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో ఎట్టిపరిస్దితుల్లోనూ అధికారంలోకి వస్తామని బిజేపి నాయకులు ధీమాగా చెప్పడంలో కూడా కారణం అదే అంటున్నారు.



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



బుధవారం 18-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 299 రూ॥ 6.00

## రోహిత్ రెడ్డి వ్యవహారంపై
# బీఆర్ఎస్ సీరియస్

- షోకాజ్ నోటీసులు జారీచేసిన గులాబీ పార్టీ
- వారంలోగా సవివరమైన వివరణ ఇవ్వాలని ఆదేశం
- లేకుంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరిక




హైదరాబాద్, నేటిధాత్రి:
మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ బిగ్ షాక్ ఇచ్చింది. రోహిత్‌కు పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

12లో

## రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో
# కీలక నిర్ణయం

- విచారణకు సిట్ ఏర్పాట్లు చేస్తూ ప్రభుత్వం ఆదేశం
- చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు

హైదరాబాద్, నేటిధాత్రి:
రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక

12లో

## అందరికీ డ్రగ్స్
# టెస్ట్ చేద్దాం
### సీఎం రేవంత్‌ను తీసుకు వస్తా



- కేసీఆర్‌ను మీరు తీసుకు రావాలి
- మండలిలో మహేశ్ గౌడ్ ఆవేశపూరిత ప్రసంగం
- అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం..అందుకు మీరు సిద్దమేనా
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్

04లో








# చట్టసభలకు తగ్గుతున్న ప్రజా ప్రతినిధుల హాజరు!

నేటిధాత్రి Exclusive

- బాధ్యతారాహిత్యానికి నిదర్శనమనుకోవాలా?
- ప్రజా సమస్యలపట్ల నిబద్ధత లేకపోవడమా?

- పార్టీకి రబ్బరుస్టాంప్‌గా మారుతున్న ఎమ్మెల్యేలు/ఎంపీలు!
- స్వతంత్ర అభిప్రాయాలు వ్యక్తం చేసే అవకాశం లేకపోవడం
- సీరియస్‌గా చర్చిద్దామని వస్తే గందరగోళంతో నైరాశ్యం
- వ్యక్తిగత పనులు, నియోజకవర్గ పనుల్లో బిజీగా వుండటం మరో కారణం
- హాజరు తగ్గడంతో, ముఖ్యమైన బిల్లులకు చర్చలు లేకుండానే ఆమోదం
- ఇది ద్రవ్య వినియోగంలో బాధ్యతారాహిత్యాన్ని పెంచుతుంది

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- కేవలం అలవెన్స్‌లకోసమే సంతకాలు
- సభలో కూర్చున్నా మౌనమే
- ఇదీ ప్రజాప్రతినిధుల తీరు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "శాసనసభ్యు లంతా సమావేశాలకు హాజరు కావలసిందే. అసెంబ్లీకి వచ్చి సంతకం పెట్టి పోతున్నారు. ఎమ్మె ల్యే పదవికి అన్యాయం చేయొద్దు. ప్రజలు మిమ్మల్ని ఎన్నుకుంది ఎందుకు?" అంటూ చేసిన వ్యాఖ్యలు ఎమ్మెల్యేల్లో నెలకొన్న బాధ్యతారాహిత్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. "నన్ను విమర్శిస్తున్న పుడు, మమ్మల్ని కాదుకదా అన్న ధోరణి దగదు. అధికారం పోతే అందరికీ పోతుంది" అన్న వ్యాఖ్యలు కూడా కీలకం. "పొలిటికల్ కెరీర్"ను "సిద్ధాంతం"గా మలచుకున్న ఎమ్మె ల్యేలకు ఈ మాటలు చురకల వంటివేనని చెప్పాలి. ఎందుకంటే "ముందు జాగ్రత్త చర్యగా" త మ రాజకీయ భవిష్యత్తుకు ఆటంకం కలగని రీతిలో స్పందించడం పరిపాటిగా మారింది. అంతే కాదు ఎమ్మెల్యేలు లేదా ఎంపీలు కేవలం చట్టసభలకు వచ్చి సంతకాలు పెట్టిపోతున్నారంటే అందుకు ప్రధాన కారణం "అలవెన్స్"లను వదులుకోలేకపోవడం కాగా, ఓట్లను డబ్బిచ్చి కొనుక్కు న్నామన్న ధీమా కూడా కావచ్చు. అంటే ఇక నియోజకవర్గానికి చేయాల్సిందేమీ లేదు. ఓటు కొనుక్కున్నాం కనుక మరేం బాధ్యతలేదన్న భావన కూడా కావచ్చున్న అభిప్రాయం నియోజకవర్గ ప్రజల్లో ఏర్పడుతుంది.

12లో

## పార్టీ ఫిరాయింపులను
# ప్రోత్సహించిందే బీఆర్ఎస్



- తీర్పు చదవకుండా వ్యాఖ్యలు సరికాదన్న స్పీకర్
- స్పీకర్‌ను తప్పుపడతారా అంటూ పొంగులేటి ఫైర్

హైదరాబాద్, నేటిధాత్రి:
పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీలో మాజీ మంత్రి కేటీఆర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య మాటల యుద్ధం

04లో



# కేటీఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు

- గత ప్రభుత్వ పాపాలను మరచి మాట్లాడొద్దు
- ఏమేం చేశామో లెక్కలతో సహా వివరిస్తామన్న భట్టి

హైదరాబాద్, నేటిధాత్రి:
గవర్నర్ ప్రసంగంపై కేటీఆర్ మాట్లాడుతున్నంత సేపు మంత్రులు

04లో

## రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా
# ఢిల్లీ వెళతాం



12లో

- అభివృద్ధి ఎజెండాగా మా ప్రయాణం
- జాతీయ పార్టీగా ఢిల్లీకి వెళతూనే ఉంటాం
- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు

## కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో
# కరెంట్ వృథా...!!!




- లంచ్ సమయంలో ఫ్యాన్లు లైట్లు ఆఫ్ చేయకుండానే వెళ్తున్న ఉద్యోగులు..
- ప్రతి ఫైలుకు ఒక "రేటు"? పైసలు లేనిది పని చేయని "ఆర్ఐ" లు..?
- డబ్బులు ఇవ్వకపోతే కొన్ని కొర్రీలు పెడుతూ పనులు పెండింగ్ పెడుతున్నట్లు ఆరోపణలు?
- కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో నిర్లక్ష్యం బహిర్గతం -కరెంట్ వృథా, అవినీతి ఆరోపణలు?
- లంచ్ సమయంలో విద్యుత్ పరికరాలు ఆఫ్ చేయని సిబ్బంది - "ప్రతి ఫైలుకు రేటు" అంటూ "ఆర్ఐ" లపై విమర్శలు?

కాశీబుగ్గ, నేటిధాత్రి.
ప్రభుత్వ కార్యాలయాల్లో పాటించాల్సిన కనీస నిబంధనలు కూడా విస్మరించబడుతున్నాయన్న విమర్శలకు కాశీబుగ్గ

04లో

# సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం నడిచింది. చర్చలో కెటిఆర్ మాట్లాడుతుండగా పలు సందర్భాల్లో మంత్రులు ఆయన ప్రసంగానికి అడ్డుపడ్డారు. ఈ క్రమంలో 'నేనే రాజు.. నేనే మంత్రి' అని మిడిసిపడ్డ వారు సంపద మూటగట్టుకు పోలేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల హామీ దస్త్రంపై సీఎం సంతకం చేశారని 2023 నాటి గవర్నర్ ప్రసంగంలో ఉంది. ఏళ్లు గడిచినా సీఎం సంకల్పం, చిత్తశుద్ధి ఏమైంది? తొలి క్యాబినెట్‌లోనే ఆరు హామీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. బహిరంగ వేదికపై సీఎం సంతకం చేసిన దస్త్రం ఏమైందన్నారు. సీఎం ఫైల్‌కే దిక్కు లేకపోతే కాంగ్రెస్ మాటలు ఎవరు నమ్ముతారని, మాయమైన దస్త్రం కోసం సిట్ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు.

## ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు ఏదీ

- పెండింగ్ డీఏల విషయంలో జాప్యమెందుకు
- ఉద్యోగుల గడ్డు పరిస్థితులను పట్టించుకోని సర్కార్
- అసెంబ్లీలో విమర్శలు గుప్పించిన కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు , పెండింగ్ డీఏల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆయన ఎండగట్టారు. అధికారంలోకి వచ్చిన ఆరు

04లో

- సీఎం సంతకానికే దిక్కులేకపోతే ఎలా
- ఎక్కడ పోయిందో సిట్ ద్వారా వెతికి పట్టండి
- ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది నిజం కాదా
- గత గవర్నర్ ప్రసంగాలకు..నేటికి ఏం తేడా
- గవర్నర్ ప్రసంగంలోనే తప్పులు దొర్లితే ఎలా
- ఐటీ సెక్రటరీ ఎవరో వారిని తొలగించండి
- ఢిల్లీకి వెళ్లి నిధులు తేకుండా..నిధులు ఇచ్చి వస్తున్నారు
- 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుంది
- కాంగ్రెస్ గ్యారెంటీలకు..ప్రభుత్వానికి జీరో వాల్యూ
- ధన్యవాద తీర్మానంపై ఎందుకు ధన్యవాదాలు తెలపాలి
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కేటీఆర్ విసుర్లు

04లో

గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు.కాంగ్రెస్ నేతలు దిల్లీ వెళ్లి నిధులు తెస్తారనుకుంటే.. నిధులు ఇచ్చి వస్తున్నారని కేటీఆర్

# రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

▶▶ బిఆర్ఎస్వీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్



**నడికూడ, నేటిధాత్రి:** యాసంగి పంటలు వేసి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు రైతు భరోసా విడుదల చేయకపోవడం అంటే రైతులను మోసం చేయడమేనని బిఆర్ ఎస్వీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు యాసంగి వరి నాట్లు పూర్తియి నెలలు గడుస్తున్నా క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను విడుదల చేయడంలో జాప్యం చేయడం తగదన్నారు ఇప్పటికైనా భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు రైతుల పక్షపతి అని చెప్పుకొనే ప్రభుత్వం రైతులకు చేసేంది ఏమి లేదని 2 లక్షల రుణమాఫీ సైతం పూర్తిచేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉండి ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# (ఈదుల్ ఫితర్) సమీపిస్తున్న తరుణంలో,ప్రధాన ఈద్గా వద్ద మున్సిపల్ యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది.




**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యూనుస్, స్థానిక కౌన్సిలర్లు మరియు సీనియర్ నాయకులతో కలిసి ఈద్గాను సందర్శించారు. పండుగ రోజున వేలాది మంది ముస్లిం సోదరులు ప్రార్థనల కోసం తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈద్గా ఆవరణలో ఉన్న సౌకర్యాలను చైర్మన్ స్వయంగా పరిశీలించి, పెండింగ్లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.నమాజ్ సమయానికి మంచినీరు, పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యాలు నిరంతరాయంగా అందేలా చూడాలని సంబంధిత విభాగాలకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులతో పాటు ఈద్గా కమిటీ సభ్యులు ఉన్నారు. పండుగ ఏర్పాట్లలో కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పట్టణంలోని ముస్లిం సోదరులందరూ ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలన్నదే తమ లక్ష్యమని, మున్సిపాలిటీ తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

# లైలతుల్ ఖాదర్ రాత్రిను ఘనంగా జరుపుకున్న ముస్లిం సోదరులు....



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం గ్రామంలోని అలంగిరి జామియా మసీదులో రంజాన్ మాసం 27వ తేదీని లైలతుల్ ఖద్ర్ అంటారు. అదే రోజు, వారు ఖురాన్ పారాయణం పూర్తి చేసిన రోజున మసీదు నాయకులను పూలమాలలు మరియు శాలువాలతో సత్కరించి ఘనంగా జరుపుకున్నారు.వారు రాత్రంతా మేల్కొని దేవుడిని ప్రార్థిస్తూ, దేశంలో మరియు గ్రామంలోని ప్రజలందరి ఆనందం మరియు శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పవిత్ర రంజాన్ మాసంలో ఒక నెల పాటు కఠినమైన ఉపవాసాలు పాటించిన తర్వాత, గ్రామ పెద్దలు ఈ రోజు పండుగ జరుపుకునే ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం మరియు శ్రేయస్సును ప్రసాదించాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు గ్రామస్తులు మరియు మసీదు పెద్దలు పేర్కొన్నారు. ముస్లింలు తమ బంధువులు, స్నేహితులతో కలిసి ఈద్-ఉల్-ఫితర్ను సంతోషంగా జరుపుకుంటారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# చేనిగేపల్లిలో భారీ వర్షం, ఈదురుగాలులతో బీభత్సం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది :



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం చేనిగేపల్లి గ్రామంలో అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షం, బలమైన ఈదురుగాలులు, వడగండ్ల వానతో బీభత్సం సృష్టించింది. గాలుల తీవ్రతకు పలు చెట్లు విరిగి రహదారిపై పడిపోయాయి, కొన్ని కరెంటు స్తంభాలు కూలి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రహదారిపై చెట్లు, విద్యుత్ తీగలు పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని కూలిన స్తంభాలు, చెట్లను తొలగించే పనులు చేపట్టారు. గ్రామంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు మరమ్మతు పనులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# ఘనంగా సర్పంచ్ చింతలగట్టు శివరాజ్ జన్మదిన వేడుకలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** నిరంతరము ప్రజా సేవలో ప్రయాణం చేసే యువనాయకులు కొల్లూరు సర్పంచ్ చింతలగట్టు శివరాజ్ జన్మదిన వేడుకలు జహీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు పత్రికా మిత్రులు మరియు స్నేహితులు, బంధుమిత్రులు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమములో ప్రజాప్రతినిధులు,అధికారులు,వివిధ పార్టీల నాయకులు,పత్రికామిత్రులు,బంధు మిత్రులు,కొల్లూరు గ్రామ పెద్దలు,యువకులు పాల్గొని ప్రజాప్రతినిధులు కొల్లూరు సర్పంచ్ చింతలగట్టు శివరాజ్ గారికి శాలువపూలమాలతో ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని చేపట్టి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు..

# ట్రైడెంట్ షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం రైతుల ఆనందోత్సాహాలు




**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం కొత్తూర్ (బీ) గ్రామంలోని ట్రైడెంట్ షుగర్ ఫ్యాక్టరీని మహారాష్ట్రకు చెందిన ఓంకార్ చక్కెర్ కార్ఖానా ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం కొనుగోలు చేసింది. ఫ్యాక్టరీని క్రషింగ్ ప్రారంభానికి సిద్ధం చేస్తూ యంత్రాలకు మరమ్మతులు చేపట్టారు. ఇటీవల ప్రత్యేక పూజలు నిర్వహించిన యాజమాన్యం, త్వరలో క్రషింగ్ ప్రారంభిస్తామని తెలిపింది. ఫ్యాక్టరీ పునఃప్రారంభంతో జహీరాబాద్ ప్రాంత చెరుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళ కారాగారంలో వైద్య శిబిరం



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలోని వరంగల్ జిల్లా నర్సంపేట పట్టంలోని మహిళా ప్రత్యేక కారాగారంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఆ సబ్ జైలు సూపరింటెండెంట్ కె.స్రవంతి ఆధ్వర్యంలో చేపట్టారు.కారాగారంలో శిక్షలు అనుభవిస్తున్న,రిమాండ్ మహిళ ఖైదీలకు,జైలు సిబ్బందికి వైద్య పరీక్షలు,




నిర్వహించారు.అలాగే రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జైలు సూపరింటెండెంట్ కె.స్రవంతి మాట్లాడుతూ కారాగారంలో ఉన్న వివిధ రకాల గల ఖైదీలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.బీపీ,షుగర్,ఇతర రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తున్నట్లు సూపరింటెండెంట్ కె.స్రవంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ భావన,ల్యాబ్ టెక్నీషన్ నవీన్,సూపర్వైజర్ పుండరీబాయి,హెల్త్ సూపర్వైజర్ రామలింగయ్య,జైలు సిబ్బంది ,ఖైదీలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్నా.



▶▶ మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్

**జహీరాబాద్, నేటిధాత్రి:** కోహిర్ పట్టణంలోని భరత్ ఫంక్షన్ హాల్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కోహిర్ పట్టణ మరియు మండల ముస్లిం ప్రజలందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి గారు ప్రత్యఖంగా నిరుపేద మైనారిటీ ముస్లిం ప్రజలందరికీ అందిస్తున్న ఈద్ ఖ తోఫా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోహిర్ మునిసిపల్ ఛైర్మెన్ అశోక్ కుమార్ వైస్ చైర్మన్ హన్నన్ జావీద్ ,పట్టణ అద్యక్షులు శంషీర్ అలీ , మాజీ ఎంపీపీ షౌకత్ అలీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ , మోయిజ్ వార్డు కౌన్సలర్స్ వివిధ గ్రామాల సర్పంచులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ఎంఆర్ఓ, తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాల నివారణకే రోడ్డు ముసివేత



▶▶ ఝరాసంగం ఎస్సై క్రాంతి పాటిల్

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ ప్రమాదాల నివారణ కోసమే ఝరాసంగం మండలం మాచ్నూర్ గ్రామ పరిధిలో గల కేంద్రీయ విద్యాలయం వద్ద రోడ్డును ముసివేయడం జరిగిందని ఝరాసంగం ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ తెలిపారు. సోమవారం కేంద్రీయ విద్యాలయం వద్ద ఝరాసంగం నుండి జహీరాబాద్ వెళ్లే రోడ్డు జంక్షన్ వద్ద మూసివేసి ఝరాసంగం నుండి జహీరాబాద్ వెళ్లేవారు నిన్జ రోడ్డు నుండి కృష్ణాపూర్ వైపు వెళ్లి యూటర్న్ తీసుకోవాలని ఆయన తెలిపారు. ఝరాసంగం వెళ్లేవారు బర్దిపూర్ వైపు వెళ్లి యూటర్న్ తీసుకుని వెళ్ళవలసి ఉంటుందని ఆయన వివరించారు. జంక్షన్ వద్ద ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నందున ప్రమాదాలు నివారించేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

# పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన హెచ్ఎం రాజ్...



**జహీరాబాద్, నేటిధాత్రి:**

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని మీర్జాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను కాంప్లెక్స్ హెచ్ఎం రాజ్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, తరగతి గదులు, విద్యార్థుల చదువుతున్న తీరు, రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీలో సీఆర్పీ రవికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంగాపూర్ గ్రామ ప్రజలకు రేషన్ దుకాణం లేక తీవ్ర ఇబ్బందులు

**జహీరాబాద్, నేటిధాత్రి:**



సంగారెడ్డి జిల్లా ఝరాసంఘం మండల పరిధిలోని గంగాపూర్ గ్రామం కొత్త పంచాయతీగా ఏర్పడి అనేక సంవత్సరాలు గడిచినప్పటికీ, ఇప్పటివరకు గ్రామంలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయకపోవడంతో

గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న రేషన్ బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులను పొందడానికి గ్రామస్థులు సమీపంలోని టేకూర్, ధర్మపూర్ తదితర గ్రామాలకు వెళ్లాల్సి వస్తోంది.రేషన్ సరుకులు తీసుకురావడానికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. రవాణా సౌకర్యాలు కూడా సరైన విధంగా లేకపోవడంతో కొందరు ప్రజలు రోజంతా సమయం వెచ్చించి రేషన్ తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో చాలా మంది ప్రజలు తమకు లభించాల్సిన రేషన్ సరుకులను కూడా సకాలంలో పొందలేకపోతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గంగాపూర్ గ్రామం పంచాయతీగా ఏర్పడిన తర్వాత కూడా మౌలిక సదుపాయాలు పూర్తిగా కల్పించకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోనే రేషన్ దుకాణం ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండడమే కాకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనం సకాలంలో అందుతుందని వారు చెబుతున్నారు.కాబట్టి సంబంధిత అధికారులు మరియు ప్రభుత్వం వెంటనే స్పందించి గంగాపూర్ గ్రామంలో ప్రత్యేకంగా రేషన్ దుకాణం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే పేద ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తుమ్మనపల్లి గ్రామంలో విద్యుత్ ఇబ్బందులు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు.



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలం తుమ్మనపల్లి గ్రామస్తులు తరచుగా విద్యుత్ కోతల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తుమ్మనపల్లి గ్రామ నూతన సర్పంచ్ నాజియా అంజూమ్ షైక్ సోహైల్ పేర్కొన్నారు. రోజుకు చాలాసార్లు విద్యుత్ కోతలు ఉండటం వల్ల గృహ అవసరాలు, రైతుల వ్యవసాయ కార్యకలాపాలు అంతరాయం కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. కీలకరి సమయాల్లో కూడా సరైన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులను వెంటనే సమస్యను పరిష్కరించి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ఆయన కోరారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చట్టసభల్లో ఓంకార్ పాత్ర సభకు తరలిన ఎంసిపిఐ(యు) కార్యకర్తలు



▶▶ జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**నర్సంపేట, నేటిధాత్రి:** చట్టసభల్లో ఓంకార్ పాత్ర అనే అంశంపై మంగళవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరగనున్న సభకు నర్సంపేట నుండి ఎంసిపిఐ (యు) కార్యకర్తలు తరలివెళ్లారు.ఈ వాహన ర్యాలీ ని పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో నీతి నిజాయితీ విలువలను పెంపొందించడానికి అసెంబ్లీ టైగర్ ఓంకార్ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించే లక్ష్యంతో వారి శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా చట్టసభల్లో ఓంకార్ పాత్ర అనే అంశంపై రవీంద్రభారతి ఆడిటోరియంలో సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఓంకార్ గారి స్ఫూర్తితో నీతివంతమైన రాజకీయాల కోసం మార్క్సిజాన్ని , లెనినిజాన్ని పుణికిపుచ్చుకొని వర్గ సామాజిక ఉద్యమాలను ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ వంగాల రాగసుధ ,కుసుంబ బాపూరావు,నాగెల్లి కొమురయ్య ,డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ,జిల్లా కమిటీ సభ్యులు సంగతి మల్లికార్జున్ ,ఎల్ల బోయిన రాజు, ఎండి మా షూక్ , డివిజన్ నాయకులు అనుమాల రమేష్ బుడిమే సురేందర్ , ఎండి హుస్సేన్ ,పకిడే చంద్రరావు , డాక్టర్ ఘటికే కోటేశ్వర్ గణిపాక బిందు రాకేష్ మార్త నాగరాజు,సుధా,విజయ సిహెచ్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత



**హన్మకొండ, నేటిధాత్రి:** ఇటీవల కాలంలో బండారి లక్ష్మి ముదిరాజ్ అనారోగ్య రీత్యా మరణించిన నేపథ్యంలో పిఆర్ ముదిరాజ్ సేవా సమితి తాళ్ళ రవీందర్, సింగారపు రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ కుల పెద్దలు దండు నర్సయ్య, దండు రవి, దండు రాజు సమక్షంలో బాధిత కుటుంబానికి 10,000 పదివేల రూపాయలు క్వింటల్ బియ్యం అందజేశారు.అనంతరం సంఘం నేతలు వార్డు మెంబరు మేక సుమలత రాజు, గంగరబోయిన నిరంజన్ లు సంయుక్తంగా మాట్లాడుతూ, కూలి పనికి వెళ్లి వచ్చి కట్టుకున్న భార్య లక్ష్మి తన కళ్ళ ముందు చనిపోతుంటే చూసి నిస్సహాయ స్థితిలో ఉన్న కొమురయ్య పరిస్థితి, కుటుంబ దయనీయ ఆర్థిక స్థితిని అర్థం చేసుకొని పిఆర్ ముదిరాజ్ సేవా సమితి పెద్దలు సిద్దిపేట మాజీ కౌన్సిలర్ పెసరు రాజన్నగ్రామ వాస్తవ్యులు కె ఎస్ ఆర్ అభ్యాస్ విద్యాసంస్థ చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి కుల ప్రముఖులు, దాతల సహకారంతో బాధిత కుటుంబానికి సాయం చేయడం చాలా గర్వకారణమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల ముదిరాజ్ జాతి ఐక్యతకు దోహదపడతాయని, ముదిరాజు బిడ్డలు దానం చేసే స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ముదిరాజ్ సేవా సమితి సేవకులు ముద్రబోయిన రమేష్ దండు రవి, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు దండు నర్సయ్య, కార్యదర్శి దండు రాజు, డైరెక్టర్ మేక అనిల్, మేక సుమలత రాజు; గౌరవ సలహాదారులు గాలిబు సంపత్, గంగరబోయిన నిరంజన్ వాడకట్టు కుల బంధువులు కుమ్మరికుంట్ల రాంబాబు, భూమ సంపత్, పొన్నం, కోమ్మయ్య, దండు రాజేందర్ , రాములు కుమ్మరికుంట్ల చంటి యువజన నాయకులు గంగరబోయిన నవీన్, దండు ఉదయ్ కిరణ్, సందీప్, దండు రమేష్, సాంబయ్య, దండు బాలయ్య, దండు చిరంజీవి ముదిరాజ్; బండారి లక్ష్మి కుటుంబ సభ్యులు కొమురయ్య, కూతురు ఎలా స్వాతి, సంధ్యారాణి, సిరి చందన, రిక్విత మణికుమార్ పాల్గొన్నారు.

# గాలివాన ధాటికి కూలిన విద్యుత్ స్తంభాలు విద్యుత్ సరఫరా నిలిపివేత....



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని చనిగేపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షం, బలమైన ఈదురుగాలుల కారణంగా పలు విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. దీంతో గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని జేసీబీ సహాయంతో కూలిన స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేసే పనులు మంగళవారం చేపట్టారు. గ్రామస్థుల సహకారంతో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. త్వరలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించనున్నట్లు అధికారులు తెలిపారు.

# క్యాతన్ పల్లి ఓటర్ల (ప్రజల) తీర్పు తప్పా..

- చైర్మెన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరిపించండి మహా ప్రభో..?
- రాజకీయ కొట్లాటలతో అభివృద్ధి కుంటు పడనుందా...?
- అధికార పార్టీ,ప్రతిపక్ష పార్టీ ల గొడవల వల్ల నష్ట పోయేదెవరు..?




**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికలు జరిగిన సందర్భంగానే క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికలు సైతం జరిగాయి. కానీ ఇక్కడి మున్సిపాలిటీ ఓటర్ల (ప్రజల) అదృష్టమో..?దురదృష్టమో..? కానీ ఇక్కడి ఛైర్మెన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆగిపోయింది.రాష్ట్రమంతా కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేసిన అధికార కాంగ్రెస్ పార్టీ క్యాతన్ పల్లి లో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించడంతో అధికార కాంగ్రెస్ పార్టీకి 22 వార్డుల్లో కేవలం ఏడు సీట్లు మాత్రమే వచ్చాయి. బిఆర్ఎస్ పార్టీ, సిపిఐ పార్టీ కలిసి పోటీ చేయగా 14 సీట్లు కైవసం చేసుకున్నాయి. ఇక చైర్మెన్ పీఠం బిఆర్ఎస్ పార్టీకి వైస్ చైర్మన్ పీఠం సిపిఐ పార్టీకి దక్కినట్లే అని అంతా అనుకున్న సమయంలో హఠాత్తుగా ఊహించని పరిణామాలు ఎదురయ్యాయి. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది.సరిగ్గా నెల రోజుల క్రితం ఫిబ్రవరి 17 న కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం మాత్రం జరిగింది. కానీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్ని వాయిదా పడడంతో మునిసిపాలిటీ లో సీనంతా రివర్స్ అయ్యింది. అధికార , ప్రతి పక్ష పార్టీల గొడవల వల్ల సామాన్య ప్రజలే నష్టపోతున్నారు. మంత్రి, ఎమ్మెల్యే స్థాయి నాయకులు మంచిగానే ఉన్నారు,ఉంటారు కానీ కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు బలవుతారని గ్రహించాలని,రాజకీయ విషయాలను వ్యక్తిగత విషయాలుగా చూసుకోకూడదని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు .మున్సిపాలిటీ ఎన్నిక విషయంలో బిఆర్ఎస్, సీపిఐ పార్టీలు హైకోర్టులో కేసు వేయగా మూడు వారాల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని తీర్పు వెలువరించింది. తీర్పు వచ్చి వారమయ్యింది.చూడాలి మరి.

**క్యాతన్ పల్లి ప్రజల తీర్పు తప్పా....** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లోని 22 వార్డుల్లో సుమారు 29 వేల ఓటర్లు ఉండగా మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ తీర్పును స్పష్టంగా ఇచ్చినప్పటికీ మున్సిపాలిటీ ఎన్నిక జరగకపోవడంతో ప్రజలు ఒకింత అసహనానికి గురవుతున్నారు. మేము వేసిన ఓట్లకు విలువే లేదా అంటూ ప్రశ్నిస్తున్నారు.? ఓటర్లుగా మా తీర్పు తప్పేమో అనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఛైర్మెన్ వైస్ చైర్మన్ ఎన్నిక సజావుగా నిర్వహించండి మహా ప్రభో అని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు.

**రాజకీయ కొట్లాటలతో అభివృద్ధి కుంటు పడనుందా...** మున్సిపాలిటీలో రాజకీయ కొట్లాటలతో అభివృద్ధి కుంటు పడనుందా...? అంటే అవుననే సమాధానం స్పష్టంగా కనబడుతోంది. రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలో పాలకవర్గం ఏర్పడి నెల రోజులు గడుస్తోంది. అన్ని ఏరియాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి కానీ క్యాతన్ పల్లి మునిసిపాలిటీలో అభివృద్ధి పనులు జరగడం లేదు. అందుకు కారణం పాలకవర్గం ఎన్నిక కాకపోవడమే కారణమని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. రాజకీయపరంగా గొడవలు ఉంటే మీరు చూసుకోవాలి కానీ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రజలు అసహనానికి గురవుతున్నారు. పరిపాలన సజావుగా చేస్తారని ఓట్లు వేశామే కానీ ఇలా రాజకీయాలు చేస్తూ అభివృద్ధిని మరుస్తారని ఓట్లు వేయలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మీ రాజకీయ పార్టీల తగాదాల వల్ల ప్రజలమీ నష్టపోతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా ఎన్నిక సజావుగా నిర్వహించి పరిపాలన కొనసాగించేల చొరవ తీసుకోవాలని,లేనిచో రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# వనపర్తి లో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలలో ఆర్యవైశ్యులు



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ దగ్గర తెలుగు రాష్ట్రాల అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు వనపర్తి ఆర్యవైశుౄలు ఘనంగా జరుపుకున్నారున్ ఈ సందర్భంగా పట్టణ వర్ధక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రం కొరకు 56 రోజులు నిరాహార దీక్ష చేసి సాధించిన ఆర్యవైశ్యులు అమరజీవి పొట్టి శ్రీరాములకు ఆర్యవైశ్యుల తరఫున నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వర్ధక సంఘం నేతలు దోమ శివ కొండ కిషోర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చురాం వై వెంకటేష్ ఏపూరి శ్రీనివాసులు కండికొండ సాయిరాం ఎస్ ఎల్ ఎన్ రమేష్ కాలూరి శ్రీనివాసులు శెట్టి చుక్కయ్య శెట్టి చవ్వ పండరయ్య మారం గోవింద్ గుప్త బొడ్డు శంకర్ మహిళా సంఘము అధ్యక్షురాలు పిన్నం వసంత కొంపల రజిత తదితరులు పాల్గొన్నారు ఆర్యవైశ్యులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర స్టీల్ గ్రిల్స్ లైటింగ్ గెట్ ఏర్పాటు చేయించాలని మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి రమేష్ ను వర్తక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ కోరారు

# వాల్గొండ గ్రామ తండా సర్పంచులు నర్సింగరావును కలిసి ప్రధాన సమస్యల గురించి వినతి పత్రం



**మల్లాపూర్, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో లో ప్రధాన సమస్యల గురించి వివరించడం జరిగింది. జగ్గాసాగర్ చెరువు యొక్క నూతన మత్తడి నిర్మాణం రైతు సోదరులు కట్ట కింది పొలాలకు వెళ్ళడానికి వీలుగా బ్రిడ్జి నిర్మాణం గంగపుత్రుల కుటుంబాల యొక్కజీవనోపాధి గురించి మత్తడి తెగడం వలన నీరు వృధాగా పోవడం వలన చేపలు ఉండకపోవడం వాల్గొండ -వెంకట్రావుపేట లింకురోడ్డు నిర్మాణంవయా నెరిపెల్లిమైసమ్మ వాల్గొండ-గొర్రెపల్లి బీట్ రోడ్డు నిర్మాణం 5జగిత్యాల-ఖానాపూర్ -నిర్మల్ మీదుగా నడిచే బస్సు వాల్గొండ గ్రామం వరకు కొనసాగించా. పైన చెప్పినటువంటి సమస్యలకి నర్సింగరావు సానుకూలంగా స్పందించి కన్సర్నెడ్ డిపార్టుమెంటు వారికి ఫోన్ చేసి సమస్యలను త్వరగా పరిష్కరించాలని చెప్పారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోపారపు వసంత, తండా సర్పంచ్ సురేష్, నాయకులు కిరణ్ కుమార్, ఆనంద్,రవి తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పతకం సాధిం చిన బొమ్మకంటి శివాని

- వ్యవసాయ విద్యలో బంగారు తల్లి




**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల గట్లకా నిపర్తి గ్రామానికి చెందిన బొమ్మకంటి జ్యోతి కుమార స్వామిల కూతురు బొమ్మ కంటి శివాని 16-3-2026 గుజరాత్ రాష్ట్రంలోని సర్దార్ ఖుషి నగర్ దంతెవాడ అగ్రికల్చరల్ యూనివర్సిటీ నుండీ ఎమ్మెస్సీ అగ్రికల్చరల్ చిల్డ్రన్స్ అండ్ సైకాలజీలో గుజ రాత్ రాష్ట్ర గవర్నర్ దేవరట్ చేతుల మీదుగా గోల్ మెడల్



తీసుకోవడం జరిగింది గోల్డ్ మెడల్స్ సాధించిన బొమ్మ కంటి శివాని 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుకున్న నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ గుర్రం అశోక్, 6 నుండి 7 వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల గట్ల కానిపర్తి , సిబ్బంది అలాగే 8 నుండి 10వ తరగతి వరకు ఇనుగుర్తి సోషియల్ వెల్ఫేర్ స్కూల్, మడికొండలో ఇంట ర్మీడియట్ సోషియల్ వెల్ఫేర్ కాలేజీ పూర్తి చేయడం డిగ్రీ ప్రొఫెసర్ జయశంకర్ అగ్రి కల్చర్ యూనివర్సిటీ రాజేం ద్రనగర్ హైదరాబాద్ లోపూర్తి, పి.జి గుజరాత్ లో పూర్తి చేసి గోల్డ్ మెడల్ సంపాదించు కుంది ప్రస్తుతం పి.హెచ్.డి. కర్నాటక లో మొదటి సంవ త్సరం చదువుతుంది సోమ వారం రోజున ఎమ్మెస్సీ అగ్రి కల్చరల్ చిల్డ్రన్స్అండ్ సైకాలజీలో గుజరాత్ గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందు కున్న శివాని కి గ్రామ పెద్దలు వివిధ కులాల పెద్ద మనుషులు, నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ గుర్రం అశోక్, మాజీ సర్పంచ్ ,వార్డు సభ్యులు బొమ్మకంటి సాంబ య్యలు గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు బొమ్మకంటి రాజేందర్, కుమార్, విక్టర్ యూత్ అధ్యక్షులు బొమ్మకంటి శ్రీకాంత్, వైనాల కుమార్, వొంటేల కర్నాకర్ కుసుమ మల్లయ్య రాజకొమురయ్య, ఆనందం, అజయ్ కుమార్, రవిందర్ అభినందనలు తెలియజేశారు.

# సిద్ధాపూర్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధిస్తారు.



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా, ఝరసంగం మండలం, సిద్ధాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు మరియు స్వీయ అభివృద్ధిపై అవగాహనను పెంచింది. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ వేడుకలో విద్యార్థులు తెలుగు, హిందీ, భక్తి గీతాలు పాడి అందరినీ ఆకట్టుకున్నారు.

# కాళీ కుర్చీకి వినతి పత్రం

- జగ్గంగూడ బిఆర్ఎస్ కౌన్సిలర్ల వినూత్న నిరసన
- ఎన్ని సార్లు ఫోన్ చేసిన స్పందించని అధికారి



**మేడ్చల్, నేటిధాత్రి:** ప్రజా సమస్యలు పట్టవు. ప్రజా ప్రతినిధులు ఫోన్ చేసిన స్పందన ఉండదు. కలసి మాట్లాడుదామని కార్యాలయానికి వెలితే కనిపించడు. ఈ అధికారితో ఎలా వేగాలంటూ ఆ ప్రజా ప్రతినిధిలు వినూత్న నిరసన చేపట్టారు. కార్యాలయంలో కాళీ కుర్చీకి వినతి పత్రం అందజేసి ఔరా అనిపించారు. ఈ విషయం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. మూడుచింతలపల్లి మునిసిపల్ 13, 14వ వార్డు జగ్గంగూడ లో విద్యుత్ వోల్టేజ్ సమస్య తీవ్రంగా మారింది. దీంతో నూతనంగా 13 వార్డు కౌన్సిలర్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ గూడ జంగారెడ్డిలు పలు మార్లు విద్యుత్ లో వోల్టేజ్ సమస్య పై విద్యుత్ అధికారులు, సిబ్బందికి చెప్పిచూశారు. అధికారుల స్పందన లేకపోవడం పై విసుగెత్తారు. చేసేదేమి లేక మంగళవారం అలియాబాద్ విద్యుత్ కార్యాలయానికి వెళ్లారు. కార్యాలయంలో అధికారి లేక పోవడంతో ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించారు. ఐనా అధికారి వద్దనుండి ఎలాంటి స్పందన లేకపోవడం తో కార్యాలయంలోని ఏఈ కాళీ కుర్చీకి వినతి పత్రం అందజేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పై స్పందన, ప్రజా ప్రతినిధుల పై గౌరవం లేని అధికారులపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని కోరారు.ప్రజా సమస్యలు పట్టని విద్యుత్ అధికారి పై చర్యలు చేపట్టాలి : కౌన్సిలర్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి అలియాబాద్ ఏఈ ఆఫీస్‌కు మా సమస్యను తెలియజేయుటకు వెళ్లాను. కానీ ఆఫీస్‌లో ఏఈ లేరు. సుమారు ఒక గంట పాటు అక్కడే వేచి ఉన్నాము అయినప్పటికీ వారు ఆఫీస్‌కు రాలేదు. వారికి ఫోన్ ద్వారా పలు మార్లు సంప్రదించడానికి ప్రయత్నించాను, కానీ ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఇదివరకు కూడా పలుమార్లు ఫోన్ ద్వారా సమస్యను తెలియజేసినా ఎలాంటి పరిష్కారం లభించలేదు. అలాగే చాలా సార్లు ఆఫీస్‌కు వెళ్లినప్పుడు కూడా అధికారి గదికి తాళం వేసి ఉండటం గమనించాను. ఈరోజు కూడా గంటసేపు వేచి ఉన్న తరువాత నా వినతిపత్రాన్ని వారి కుర్చీ వద్ద ఉంచి వచ్చాము. అందువల్ల మా సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకొని త్వరగా పరిష్కారం కల్పించవలసిందిగా వినయపూర్వకంగా కోరుకుంటున్నాము. జగ్గంగూడ కు ఒక ట్రాన్స్‌ఫర్మర్ అవసరం ఉంది. వోల్టేజ్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలో విద్యుత్ పరికరాలు, మోటార్లు, విద్యుత్ దీపాలు పని చేయడం లేదు. ఎప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. ప్రజా సమస్యలు పట్టని అధికారి ఉన్న లేనట్లే. పై అధికారులు ఈ విషయం పైన స్పందంచాలి.

# తీవ్ర గ్యాస్ కొరత....!

- ఈ సమస్య ఎప్పుడు పరిష్కారమవుతుంది?
- గ్యాస్ సిలిండర్ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గృహిణులు.
- చాలా గ్రామాల్లో గృహిణులు పాతకాలపు కట్టెల పొయ్యిలను ఉపయోగిస్తున్నారు.
- ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికార పార్టీ పూర్తిగా విఫలమైంది.



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ ఝరాసంగం కోహీర్ న్యాలకల్ మొగుడంపల్లి మండలంలో నూటికి 99 శాతం మంది గ్యాస్ పై ఆధారపడి ఉన్నారు అట్టి గ్యాస్ ఇటీవల తమకు సకాలంలో అందకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆయా గ్రామాల గృహిణులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటివరకు లేని గ్యాస్ కొరత కేవలం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకనే ఎందుకు గ్యాస్ కొరత సృష్టిస్తున్నారని ఆయా గ్రామాల



మహిళలు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా తమ పుల్కల్ మండలంలో ఉన్న భారత్ గ్యాస్ యజమాని, సిబ్బంది గ్యాస్ వినియోగదారుల పట్ల అవహేళనంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని పలువురు గ్రామ మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా భారత్ గ్యాస్ సిబ్బంది తమ తీరును మార్చుకోకపోతే పరిణామాలు వేరే రకంగా ఉంటాయని పలు గ్రామాల లబ్దిదారులు అంటున్నారు. ఈ విషయం ఇలా ఉంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇరాక్ ఇరాక్ దేశాల్లో యుద్ధం నడవడం వల్ల అట్టి దేశాల నుంచి వచ్చే గ్యాస్ పెట్రోల్ డీజిల్ లాంటి దిగుమతులను వారు నిలిపియడంతో, మనకు వచ్చే గ్యాస్ పెట్రోల్ డీజిల్ అసలు వస్తుందా లేదా ఈ విషయంపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని సామాన్య గ్రామీణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారంలో ఉన్న పార్టీ నాయకులు స్పందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు తమకు సకాలంలో గ్యాస్ అందకపోతే తమ పరిస్థితి ఏంటని కొన్ని గ్రామాల మహిళలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాము అదుకుంటాం అన్న మాట ఎక్కడికి వెళ్లిందని పలువురు అంటున్నారు ఇప్పటికే గ్యాస్ లేక తాము కట్టెల పొయ్యి పై వంటలు చేసుకుంటున్నామని పలు గ్రామాల మహిళలు అంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో తమకు గ్యాస్ ను అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు లేనియెడల అన్ని గ్రామాల ప్రజలు ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు అన్నారు,

# కరాటే మాస్టర్ కు ఘన సన్మానం.



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినా రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్షణ పరిరక్షణ పథకం క్రిందా కరాటే, ఆత్మరక్షణ శిక్షణా విద్యార్థినిలకు మూడు నెలల శిక్షణ కాలం ముగింపు కార్యక్రమంలో భాగంగా తిమ్మాపూర్ ప్రధానోపాధ్యాయులు భూపతి, ఉపాధ్యాయులు అశోక్, రాజేంద్ర ప్రసాద్ చేతులమీదుగా విద్యార్తినిల సమక్షంలో సీనియర్ కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ మాస్టర్ ని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సక్కపల్లె గ్రామంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**నడికూడ, నేటిధాత్రి:** మండలంలోని నర్సక్కపల్లె గ్రామాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అకస్మాత్తుగా సందర్శించి గ్రామ పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్,రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు,అవసరాలను తెలుసుకున్నారు.అందులో భాగంగా, గ్రామంలో మిర్చి పంటను అత్యధికంగా పండించి ఆదర్శ రైతుగా నిలిచిన కోడెపాక దేవేందర్ ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. వారి కృషి,పట్టుదల,నూతన వ్యవసాయ పద్ధతులను ప్రశంసిస్తూ,ఇతర రైతులకు కూడా ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు.ఈ సందర్శనతో గ్రామ రైతులకు మరింత ప్రోత్సాహం లభించగా, ప్రభుత్వ సహకారంతో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ తెలిపారు.

# డ్రైనేజి పనులు ప్రారంభించిన కౌన్సిలర్ దశరథం



**పరకాల, నేటిధాత్రి:** పట్టణ మున్సిపల్ పరిధిలో 22వ వార్డులో టియూఎఫ్ఐడీసీ ద్వారా మంజూరు అయిన నిధుల నుండి 22 వవార్డులో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఎస్వి కళాశాల వరకు నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు కౌన్సిలర్ అల్లే దశరథం ముగ్గు పోయించి డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 22వవార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశబోయిన అజయ్,వార్డు ఆఫీసర్ సౌద్ అలీ,సూపర్వైజర్ శివ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

▸▸పరిపాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం.

▸▸బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్.



**నల్లబెల్లి, నేటిధాత్రి:** రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన పూర్తిగా విఫలం అయిందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపువేరకు గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో మండల పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ ముప్పు కృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వినయ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలను ఇవ్వడం జరిగింది కానీ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏండ్లు కావస్తున్న ఇప్పటివరకు ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటికీ హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని. పంట పెట్టుబడుల కోసం అప్పులపై ఆధార పడవలసిన పరిస్థితి రైతుకు నెలకొందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర లేచి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి, నాయకులు సింగిరెడ్డి యాదగిరి, ఓదెల అశోక్, మురికి మనోహర్, వల్లే పర్వతాలు, బోట్ల ప్రతాప్, కొండ్లె రమేష్, క్రాంతి కుమార్, నరేష్, అనిల్, మధు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.


# ఉగాది వేడుకలను విజయవంతం చేయాలి

▸▸ఉగాది ఉత్సవ కమిటీ సభ్యులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 19న జరిగే వేడుకలను విజయవంతం చేయాలని ఉగాది ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు కొలుగూరి సంజీవరావు,ఎర్రం సతీష్ కుమార్, కాశెట్టి శ్రీనివాస్ లు కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... శ్రీ వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో తెలుగుదనం ఉట్టిపడేలా ప్రతి ఏటా ఉగాది పురస్కారాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం కూడా రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ ఇల్లందు క్లబ్ లో జరిగే వేడుకలలో వేద పండితులచే పంచాంగ శ్రవణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వచ్చిన కళాకారులకు, కవులకు, రచయితలకు నృత్య కళాకారులకు శాలువా, మెమొంటో, ప్రశంస పత్రాలతో సత్కరించడం జరుగుతుందన్నారు.భూపాలపల్లి మున్సిపల్ పాలకవర్గానికి సన్మానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున జిల్లాలోని కవులు కళాకారులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉగాది ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు గుజ్జ సారేశ్వర్ రావు, ములకల లక్ష్మారెడ్డి,మంద జోవర్ధన్,ఆకుతోట ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

# ప్రకృతి వ్యవసాయ సాగుతో మరింత ఆరోగ్యం



▸▸రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రకృతి వ్యవసాయ సాగుతో ప్రజల జీవన ప్రమాణాన్ని మరింత పెంపొందించవచ్చుని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాలలో జాతీయ మిషన్ ఫర్ ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అందించి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ సాగులో సహజ సిద్ధమైన సేంద్రియ ఎరువులు, సాగు



పద్ధతులు అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు సాధించవచ్చని, తద్వారా ప్రజలకు మరింత ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులను అందించవచ్చని తెలిపారు.రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని, పంట సాగులో రైతులకు అవసరమైన మెలకువలను అందించి అధిక దిగుబడి సాధించేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు.10 సంవత్సరాల పాటు ప్రకృతి వ్యవసాయ సాగు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ,ప్రకృతి వ్యవసాయ రైతు కొట్టే రవీందర్,అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 15 రైతువేదికలలో 1 వేయి 875 మందితో వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ పథకం పురోగతి దిశగా జిల్లాలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆత్మ చైర్మన్ సింగతి మురళీ,కార్పొరేటర్లు రాజన్న,బియ్యాల త్రివేణి,కమల, లగిశెట్టి రాజయ్య,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమనగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యశీ.





**అమనగల్, నేటిధాత్రి:** కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్. పత్య నాయక్ మంగళవారం అమనగల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షులు జగన్ మున్సిపల్ అధ్యక్షులు మానయ్య నాయకులతో కలిసి ఆమనగల్ మున్సిపాలిటీ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చైర్మన్ పత్య నాయక్ తెలియపరిచారు.టీయూ.ఎఫ్. ఐ. డి. సి.నిధుల 25 కోట్ల రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు పార్కులు ఓపెన్ జిమ్లు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది...ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు,శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్ట్,కండే రంగయ్య వసుప్పుల శ్రీశైలం ,కాలే మల్లయ్య, కృష్ణ నాయక్, శివలింగం, ఒగ్గు మహేష్, రాగ్య నాయక్,మలేష్ నాయక్, కృష్ణ యాదవ్, ఎండి ఫరీద్, ,అలిమ్ ,వసుప్పుల శ్రీకాంత్,గుండ్రాతి కుమార్ గౌడ్, మహేష్,శ్రీనునాయక్, గుద్దేటి శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాత విధానంలోనే మెడికల్ బోర్డు నిర్వహించాలి

▸▸సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నిర్మూలించాలి

▸▸ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోటు పలుకుల రమేష్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** సింగరేణిలో పాత విధానంలో నే మెడికల్ బోర్డును నిర్వహించాలని సింగరేణి కాలరేసి వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి కాలరీస్ వర్కర్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన సేవ్ సింగరేణి బస్ జాతా కార్యక్రమం లో భాగంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్మెంట్స్ మీద నల్ల బ్యాడ్జీలు ధరించి మెడికల్ బోర్డు,మారుపేర్లు, ఇన్కమ్ ట్యాక్స్ రిటర్న్స్,తదితర అంశాలపై గని మేనేజర్ పిట్ సెక్రటరీ ఎల్.శంకర్ ఆధ్వర్యంలో బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్ మెమో రాండం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. బస్ జాతా కార్యక్రమాన్ని విజయవంతం చేసి మార్చి 30న కొత్తగూడెంలో హెడ్ ఆఫీస్ ముట్టడి ధర్నా కార్యక్రమం జరుగుతుందని దాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.సింగరేణిలో కొత్త బొగ్గు బావులు ప్రారంభించాలని,పాత విధానంలో మెడికల్ బోర్డును నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 50 వేలకోట రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సింగరేణి కార్మికు లకు సొంత ఇంటి పథకాన్ని అమ లు చేయాలని,పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ కంపెనీ చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికు లకు ఐపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని కోరారు.మారు పేర్లు, డిస్మిస్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,స్ట్రక్చర్ సమావే శాలలో ఒప్పుకున్న వాటిని అమలు పరచా లని కోరారు.కెటికె 1లో జి శ్రీనివాస్,సదయ్య,కెటికె5 లో ఆసిఫ్ పాషా,రాజేందర్,కేటికె6 లో శ్రీనివాస్,గణేష్, కెటికె 8 శంకర్, కృష్ణ,ఓసి 2లో కరిముల్లా, రామచందర్,ఓసి 3 లో నూకల. చంద్రమౌళి,మహేందర్ రావుఏరియా వర్క్స్ షాప్ లో శ్రీనివాస్, కొమురయ్య లు కార్యక్రమంలో పాల్గొని నల్ల బ్యాడ్జీలు ధరించి గని మేనేజర్లకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీకాంత్,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ హరీష్ ,మైన్స్ కమిటీ,సేఫ్టీ కమిటీ,షిఫ్ట్ ఇంచార్జిలు, అసిస్టెంట్ షిఫ్ట్ ఇంచార్జిలు,టెంపుల్ కమిటీ,క్యాంటీన్ కమిటీ,కార్యకర్తలు,కార్మిక సోదరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



▸▸జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ తో కలిసి సందర్శించి వార్డులు,రిజిస్టర్లు, మందుల నిల్వలు,పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.ఎండాకాలం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని,ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.వెంకట్రావుపేట, దొడపల్లి,చందారం గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా పట్టాలని,ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.గృహాలు, వ్యాపార సముదాయాల వద్ద చెత్తను రోడ్లపై,మురుగు కాలువలలో వేయకూడదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు పొందిన లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని,నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.లక్షట్టిపేట మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ పథకం నీటి ట్యాంకుల నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రానున్న వేసవిలో ప్రజలకు నిరంతరంగా నీటిని అందించే విధంగా కార్యచరణ రూపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 18న మరసం ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం



**సిరిసిల్లటౌన్, నేటిధాత్రి:** శ్రీ పరాభవ నామ ఉగాది పర్వదినం సందర్భంగా మానేరు రచయితల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు కవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు మారసం అధ్యక్ష కార్యదర్శులు గంట్యాల భూమేష్, ఆడేపు లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనంలో సమావేశ మందిరంలో జరిగే ఈ కవి సమ్మేళనానికి మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళా చక్రపాణి గారు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల డిఎస్పి కత్రోజు నాగేంద్ర చారి,సుప్రసిద్ధకవి జూకంటి జగన్నాథం , తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి , ప్రముఖ కథా రచయిత పెద్దింటి అశోక్ కుమార్ అతిథులుగా హాజరవుతున్నారు. ఎంపిక చేసిన కవులు తమ కవిత గానాలను వినిపించిన అనంతరం పాల్గొన్న ప్రతి కవికి మారసం పక్షాన ఉగాది సత్కారం ఏర్పాటు చేశామన్నారు సాహిత్య ప్రియులు కవిత ప్రేమికులు పెద్ద సంఖ్యలో హాజరై కవి సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సంఘం కార్యనిర్వాహక అధ్యక్షురాలు డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ కోరారు.

# ఆఫ్-సైట్ మాక్ డ్రిల్ అవగాహన సదస్సులో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్




**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలో మెగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ టీఎం అవినాష్, ఓఎం టీమ్ రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆఫ్ సైట్ మాకు డ్రిల్ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ మెగా గ్యాస్ వినియోగం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పరిశ్రమల్లో కర్మాగారంలో పల లేదా గృహ నివాసంలో గ్యాస్ లీకేజీ లాంటి ప్రమాదం లేదా భారీ అగ్నిమాపక ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు సమస్యను ఎదుర్కొని ఎలా సురక్షితంగా బయటపడాల్లో ఒక అవగాహన వస్తుందని అన్నారు. ప్రాణ, ఆస్తి నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించేందుకు ఇలాంటి మాక్ డ్రిల్స్ ఎంతో ఉపయోగపడతాయని అని అన్నారు. పోలీస్, ఫైర్ సర్వీస్, వైద్య బృందాలు, మరియు రెవెన్యూ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్,టౌన్ ఎస్సై గూడ అరుణ్ , మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, మాదాసి రవి , పొన్నాల మనీషా-ప్రకాష్ , ములుకల వినోద-సాంబయ్య , కొంపల్లి వీణ-విజేందర్ రెడ్డి, వేల్పుల శ్రీలత,ఇస్లావత్ రామ-గోపి నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సు

▸▸జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లాలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, విద్యాసంస్థల్లో ర్యాగింగ్ వంటి అనుచిత చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ర్యాగింగ్ నిషేధానికి సంబంధించి అమల్లో ఉన్న చట్టాల ప్రకారం, ర్యాగింగ్ ఒక శిక్షార్హ నేరమని, దీనికి పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.మెడికల్ విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే వైద్యులుగా ఎదగాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని పేర్కొంటూ, పరస్పర గౌరవం, సహకారం స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు.అలాగే, ర్యాగింగ్ కారణంగా విద్యార్థులు మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతారని తెలిపారు. అందువల్ల కాలేజీ ప్రాంగణంలో సురక్షితమైన, ప్రశాంతమైన విద్యా వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.ఇంకా, ఎవరైనా ర్యాగింగ్కు పాల్పడినట్లయితే లేదా అలాంటి ఘటనలు గమనించినా వెంటనే కాలేజీ యాజమాన్యం లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అవసరమైతే యాంటీ ర్యాగింగ్ హెల్ప్లైన్ నంబర్ 1800-180-5522 లేదా డయల్ 100 వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా. కే. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ కే. రాజేష్ (అడ్మినిస్ట్రేషన్), వైస్ ప్రిన్సిపాల్ డా. బి. శ్రీధర్ రావు (అకాడమిక్), అధ్యాపకులు, పోలీస్ అధికారులు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

▸▸జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమృత పథకం క్రింద చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణ పనులను మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఈ క్రమంలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణం, పైప్ లైన్ల ఏర్పాటు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాల సదనం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవన నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని,పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలుపుకోకపోతే చలో అసెంబ్లీ



**ములుగుటౌన్, నేటిధాత్రి:** ములుగు జిల్లా కేంద్రంలో ఈ రోజున ఆదివాసీలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా చేయడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి శ్రీ బండారు రవికుమార్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు మాట్లాడుతూ ములుగు జిల్లాలో 73 వలస ఆదివాసి గుడాలలో గత వారం రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా అధికారులు ఇష్టానుసారంగా గ్రామాల లో ఆదివాసీల సాగు భూములలో కందకాలు తవ్వుతున్నారని విమర్శించారు. గిరిజనులు గత 20 సంవత్సరాలు నుండి పోడు సాగు చేసుకుని భూములు దున్నుకుంటుంటే వారికి హక్కు పత్రాలు కనిపించకుండా గుడాల మీద దాడులు చేస్తున్నారని, తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు.. అటవీ హక్కును చట్టం – 2006 ప్రకారం గతంలో ఈ భూములన్ని సర్వే చేసినారని, కేవలం ఎస్టి సర్టిఫికెట్లు లేనందున వీరికి హక్కు పత్రాలు రాలేదని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పోడు భూములకు గతంలో హామీ ఇచ్చినట్లుగా ఒక్క ఎకరానికి కూడా హక్కు పత్రాలు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. నాలుగున్నర లక్షల ఎకరాలకు టిఆర్ఎస్ ప్రభుత్వం హక్కు పత్రాలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇంకా మిగిలిన 8 లక్షల ఎకరాలకు రాష్ట్రంలో హక్కుపత్రాలు ఇస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసిందని గుర్తు చేశారు. కానీ ఒక ఎకరానికి కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీలో ములుగు ఎమ్మెల్యే సీతక్క కుటుంబ సభ్యులకు కూడా మేమే హక్కు పత్రాలు ఇచ్చామని చెప్పిన విషయం రవికుమార్ గుర్తు చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అర్హులైన వారందరికీ గిరిజనులకు గిరిజన ఇతరులకు కూడా హక్కు పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చింది. ములుగు జిల్లాలో గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఇప్పుడున్న మంత్రి గారు పాతది వదిలేది లేదు, కొత్తది కొట్టేది లేదు అనే నినాదం ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. కానీ నేడు వలస ఆదివాసి గూడెంలో దాడులు జరుగుతుంటే సైలెంట్ గా ఉంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ వెంటనే అటవీ హక్కుల చట్ట ప్రకారం వలస దివాసులకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని గిరిజనగుడాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆదివాసులపై తప్పుడు కేసులు ఎత్తివేయాలని, వీరు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారులు దాడులు వెంటనే ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోడు సాగుదారులను సమీకరించి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ములుగు జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి, ఎండి దావూద్, రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతి, జిల్లా కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, ఎండి గఫూర్ పాషా దుగ్గి చిరంజీవి, గొంది రాజేష్, దామోదర్, రత్నం ప్రవీణ్, కురుసం చిరంజీవి, కోరం చిరంజీవి, కుర్ర రాజు, మడకం రాజు, మడకం సోమయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ శిక్షణ తరగతులకు హాజరైన నియోజకవర్గ ఇంచార్జ్ కీర్తి రెడ్డి



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో చిట్యాల మండలంలోని బిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో చిట్యాల టేకుమట్ల మొగుళ్లపల్లి మండలాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన "ఏకాత్మ మానవ దర్శనం" బీజేపీ యొక్క ప్రాథమిక సిద్ధాంతమని తెలిపారు. 1965లో ఆయన ప్రవేశపెట్టిన ఈ సిద్ధాంతం మనిషిని కేవలం ఆర్థిక కోణంలో కాకుండా, శరీరం, మనస్సు, బుద్ధి, ఆత్మల సమగ్ర సమన్వయంగా చూడాలని సూచిస్తుందని వివరించారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలని లక్ష్యంగా పెట్టుకున్న "అంత్యోదయ" భావనను ప్రతి కార్యకర్త తన ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ యొక్క సైద్ధాంతిక పునాదులు అయిన హిందుత్వ, సాంస్కృతిక జాతీయవాదం, జాతీయ సమగ్రత, సామాజిక న్యాయం, ఆర్థిక సమతుల్యత వంటి అంశాలపై కార్యకర్తలకు సవివరంగా వివరించారు. ఈ సిద్ధాంతాలు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా సమాజ అభ్యున్నతికి దోహదపడే మార్గదర్శకాలని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో, నిబద్ధతతో, సేవాభావంతో పనిచేస్తేనే పార్టీ బలపడుతుందని, ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పార్టీ బలపడటానికి శిక్షణ తరగతులు అత్యంత కీలకమని తెలిపారు. నాడు పండిట్ దీన్ దయాళ్ గారు చూపిన దార్శనికతే నేడు గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి సుపరిపాలనకు, సంక్షేమ కార్యక్రమాలకు ప్రధాన మార్గదర్శకంగా నిలుస్తోందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్నీ "అంత్యోదయ" స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నాయని వివరించారు. అలాగే 1953లో ప్రారంభమైన క్రమశిక్షణాయుత శిక్షణా సంప్రదాయం నేటికీ బీజేపీకి అతిపెద్ద సంస్థాగత బలం అని, అదే పార్టీ విజయాలకు మూలకారణమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని, పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతన నిషేధర్ రెడ్డి , బిజెపి రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్ రాష్ట్ర నాయకులు వెన్నం పెల్లి పాపయ్య చదువు రామచంద్ర రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రవికిరణ్ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ వేణుగోపాల్ రెడ్డి గు నాగరాజుగౌడ్ సర్పంచులు ఉప సర్పంచులు గొర్రె శేషి కుమార్ తిరుపతి శ్రీధర్ కుమారస్వామి జరుపూల శ్రీను రాజేందర్ మండల నాయకులు మోరే రవీందర్ రెడ్డి తీగల జగ్గయ్య చెక్క నరసయ్య మండల మొగిలి దేశెట్టి గోపాల్ కూర మైపాల్ రెడ్డి మైదం శ్రీకాంత్ చింతల రాజేందర్ కేంసారపు ప్రభాకర్ రాయిని శ్రీనివాస్ గాజనల రవీందర్ గోపగాని స్వామి నీలి సుధాకర్ రెడ్డి శ్రావణ్ ప్రశాంత్ వెంకటేశ్వర్లు ఉడుత వ నక్క న గవత్ పూర్ణతదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ అవగాహనతో రైతులకు ప్రయోజనం

- నర్సంపేట డిగ్రీ కళాశాలలో ఘనంగా వృక్షశాస్త్ర జాతీయ సదస్సు
- పంటల మెరుగుదల పరిశోధనలకు ప్రాధాన్యం
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**నర్సంపేట, నేటిధాత్రి:** వివిధ రకాల పంటలు,వ్యవసాయం కోసం శాస్త్రీయ అవగాహన రైతులకు చేరినప్పుడే దాని అసలు ప్రయోజనం ఉంటుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, రూసా (పీఎం ఉష) సహకారంతో "రీసెంట్ అడ్వాన్స్ ఇన్ ప్లాంట్ సైన్స్-- ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ ఇన్ క్రాప్ ఇంప్రూవ్‌మెంట్" అనే అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు మంగళవారం కళాశాల సెమినార్ హాల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షతన సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎం. రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్, కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ. కె. ప్రతాపరెడ్డి, ప్రముఖులు ప్రొ. ఎన్. రామస్వామి, ప్రొ. ఎం.డి. ముస్తఫా, ప్రొ. బి. చంద్రమౌళి, ప్రొ. జి. పోషయ్య, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన డా. మోహన్ బెహరా, మహారాష్ట్రకు చెందిన డా. ముకుందరాజ్ బాబురావు పాటిల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్ సత్య శారద మాట్లాడుతూ శాస్త్రీయ అవగాహన రైతులకు చేరినప్పుడే దాని అసలు ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. అకాడమిక్ వేదికల నుంచి గ్రామీణ వ్యవసాయానికి ఉపయోగపడే పరిజ్ఞానం వెలువడాలని సూచించారు. రైతులు నూతన వంగడాల వైపు అడుగులు వేయాలని, విద్యార్థులు పరిశోధనలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి ప్రొ. కె. ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఆధునిక వృక్షశాస్త్రం వ్యవసాయ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తోందని, పంటల మెరుగుదల, దిగుబడి పెంపు, రోగనిరోధక రకాల అభివృద్ధిలో పరిశోధన అవసరమని అన్నారు. ప్రొ. ఎన్. రామస్వామి వృక్షశాస్త్రంలో బయోటెక్నాలజీ పాత్ర, అణు స్థాయి పరిశోధనలు, భవిష్యత్తు ఆహార అవసరాల దృష్ట్యా పంటల అభివృద్ధి అంశాలను వివరించారు. ప్రొ. ఎం.డి. ముస్తఫా ప్రాథమిక, అనువర్తిత పరిశోధనలకు సమాన ప్రాధాన్యం అవసరమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. మల్లం నవీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పంటల ఉత్పాదకత, వాతావరణ మార్పులు, జీవ వైవిధ్య పరిరక్షణలో వృక్షశాస్త్ర పరిశోధనల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు సెమినార్లు, పరిశోధనా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. సదస్సు కన్వీనర్ డా. ఎం. రాంబాబు మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఒకే వేదికపై శాస్త్రీయ ఆలోచనలను పంచుకోవడం సంతోషకరమని తెలిపారు. వివరించారు. మహారాష్ట్ర,ఆంధ్రా ప్రదేశ్,తెలంగాణ మూడు రాష్ట్రాలకు సంబంధించిన ఉపన్యాసకులు, ప్రముఖ వక్తలు సదస్సులో పాల్గొనగా వందకు పైగా పరిశోధన పత్రాలు సమర్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల పరిశోధకులు, విద్యార్థులు,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# బిసి హాస్టల్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలి...



- గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్

**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** గోపినగర్ లోని శేరిలింగంపల్లి మండల బిసి బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, రంగారెడ్డి జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ కేశురాంలతో పాటు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లకు వినతి పత్రాలు అందజేశారు. వసతి గృహం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ప్రహరి నిర్మాణం చేపట్టడం లేదని సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహానికి రక్షణ లేకపోవడంతో ప్రాంగణం కబ్జాలకు గురవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బాలుర వసతి గృహం స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ బస్తీల వాసులు పాల్గొన్నారు

# పెంచిన గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలని వినతిపత్రం అందజేత.



**చిట్యాల, నేటిదాత్రి:** దేశ వ్యాప్తంగా సామాన్య ప్రజలకు పెంచిన వంట గ్యాస్ దరలు తక్షణమే తగ్గించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం రోజున చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ కి వినతిపత్రం అందించడం జరిగింది. అనంతరం మల్లయ్య మాట్లాడుతూ.. సామాన్య ప్రజల ఇబ్బందులను గుర్తించాలన్నారు పేద ప్రజలు డబ్బులు లేక సరియైన తిండి గూడు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలు రోజువారి కూలి పని చేసే సామాన్య ప్రజలకు గ్యాస్ ధర పెంచడం సరియైనది కాదన్నారు. గ్యాస్ ధరలు పెంచడంతో ప్రజలు పడుతున్న గోస గ్యాస్ కొరతతో గోదాంల దగ్గర రోడ్లపై తిరుగుతు ఇబ్బంధులు కేంద్ర మంత్రులకు తెలియడం లేదా కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి తక్షణమే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని లేనియెడల దళిత సంఘాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి దూడపాక సాంబయ్య ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి పుల్ల అశోక్ అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు...



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఝరసంగం మండలం, జెల్లపల్లి, గుంటమర్‌పల్లి, చలిమిడి మరియు బోరేగావ్ గ్రామాలలో విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుహొ. ఖరీఫ్ సీజన్‌లో పత్తి పంటను కోల్పోయిన రైతులు, రబీ సీజన్‌లో శనగ, జొన్న పంటలను సాగు చేస్తున్నారు. హొప్రతిరోజూ 12 గంటల విద్యుత్ కోతలు, పాక్షిక ట్రిప్పింగ్, పంట కోత సమయంలో గాజ సమస్యల కారణంగా నీటి కొరతతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. హొవిద్యుత్ కోతలు లేకుండా పంటలకు తగినంత విద్యుత్ సరఫరా కల్పించాలని రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఎన్నిక.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలంలోని చిట్యాల, తిరుమల పూర్, జూకల్, గ్రామాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగపు ఆధ్వర్యంలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీని 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కమిటీలలో అధ్యక్షులుగా సర్పంచులు తౌటం లక్ష్మి, ఎలగొండ సంధ్య, జన్య సురేష్, ప్రధాన కార్యదర్శిలు, ఐసిడిఎస్ టీచర్లు కమిటీ సభ్యులుగా పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, గ్రామ పోలీసు అధికారి, పంచాయతి కార్యదర్శులు, ఎన్జీవో సిబ్బంది, కుల సంఘాల పెద్దలు ఉన్నారని , అలాగే ఈ కమిటీ బాలల హక్కులను మరియు బాల్య వివాహం నిర్మూలనకు తోడ్పడుతుందని ఐసిడిఎస్ చిట్యాల మండల్ సూపర్వైజర్ జయప్రద గారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగపు సిబ్బంది సోషల్ కుమార్ గారు, గుర్రం తిరుపతి గారు, మండల ఇన్చార్జి కళావతి గారు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు శేఖర్ ను పరామర్శించిన దళిత స్త్రీ శక్తి వ్యవస్థాపకులు గడ్డం ఝాన్సీ

- నిందితులను వెంటనే రిమాండ్ చెయ్యాలి...
- దళిత జర్నలిస్టు శేఖర్‌కు అండగా ఉంటాం...
- మల్లేష్ కేసును ఉధృతం చేస్తాం...
- చట్టాలపై అవగాహన పెంచుకోవాలి...
- దళిత స్త్రీ శక్తి వ్యవస్థాపకులు గడ్డం ఝాన్సీ....



**చేవెళ్ల, నేటిధాత్రి:** చేవెళ్ల నేటిధాత్రి దినపత్రిక జర్నలిస్టు శేఖర్ పై జరిగిన దాడి విషయం తెలుసుకుని దళిత స్త్రీ శక్తి ( డి ఎస్ ఎస్ )వ్యవస్థాపఅధ్యక్షురాలు గడ్డం ఝాన్సీ సోమవారం శేఖర్ ను పరామర్శించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలో దళితులపై జరుగుతున్న వరుస దాడుల నేపత్యంలో, దళిత స్త్రీ శక్తి వ్యవస్థాపకులు గడ్డం ఝాన్సీ, సోమవారం షాబాద్ ఘటనలో దాడికి గురైన దళిత జర్నలిస్టు శివగళ్ల శేఖర్ ను ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. దాడికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడిన నిందితులను వెంటనే రిమాండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా షాబాద్ మండలం బొబ్బిలిగామ గ్రామానికి చెందిన దళితుడు తాళ్లపల్లి మల్లేష్‌పై జరిగిన దాడి గురించి కూడా ఆమె ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని, ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని దళిత స్త్రీ శక్తి వ్యవస్థాపకులు గడ్డం ఝాన్సీ పిలుపునిచ్చారు. ఈ అట్రాసిటీ కేసు నమోదు విషయంలో పోలీసులు, స్థానిక నాయకులు లేదా గ్రామస్థుల నుంచి ఒత్తిళ్లకు తలొగ్గకుండా , నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అన్నారు. నిందితులు డబ్బు ఆశచూపి కేసును పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తారని, అటువంటి ప్రలోభాలకు గురికావద్దని, ఒత్తిళ్లకు లొంగకుండా చట్టంపై నమ్మకంతో పోరాడాలని బాధితులకు సూచించారు. బాధితులకు చట్టపరంగా ఆర్థిక సహాయం కూడా అందుతుందని ఆమె అవగాహన కల్పించారు. . నిందితులకు కఠిన శిక్ష పడే వరకు అవసరమైతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, బాధితులకు దళిత స్త్రీ శక్తి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన తుమ్మలపల్లి సర్పంచ్



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలంలోని తుమ్మలపల్లి గ్రామపంచాయతీ కుడు సంఘం గ్రామ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి ఎంతో ముఖ్యమైన రోడ్డు పనులను ఘనంగా సర్పంచ్ నాజియా అంజూమ్ షైక్ సోహైల్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలతో కలిసి నూతనంగా రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..హొ గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు తనవంతుగాహొప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు పనుల కోసం మొరం ఏపియించడం, గ్రామంలోని పలు వీధులలో విద్యుత్తులైట్లను వేయించానని తెలిపారు. అదేవిధంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధతను గ్రామ ప్రజలు అభినందించారు. హొగ్రామంలోని ప్రతి గల్లీ, ప్రతి వీధికి మెరుగైన నూతనంగా రోడ్లు అందించడం తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ అన్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని సర్పంచ్హొహామీ ఇచ్చారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**



# "నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం




చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనసూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

